


సూర్య ప్రతి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 15 డిసెంబర్ 2025 - పేజీలు 10


# రెవెన్యూ చుట్టూ కేంద్రీకృతమైన భూమాఫియా



- పిజిఆర్ఎస్‌లో పెరిగిపోతున్న భూ సమస్యలు..
- భూములు ఆక్రమించి దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైసీపీ జడ్పిటిసి అనుచరుడు
- న్యాయం చేయాలంటున్న బాధితుడు

**గుంటూరు పల్నాడు జిల్లాలలో కూటమి పర్వతం వచ్చాక 100 ఎకరాలకు పైగానే గత ప్రభుత్వంలోనూ అంతకుముందు విడుదల చేసిన నకిలీ పాస్ పుస్తకాలను, భూమి లేకుండానే రెవెన్యూ అధికారులు జారీ చేసిన పాస్ పుస్తకాలను, రెవిన్యూ రికార్డుల ప్రకారము అడంగళు మార్చుడంలోనూ చెయ్యి వాడటం చూపించిన వారిని గుర్తించి చాలా వరకు వాటిని కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అయినప్పటికీ ఇంకా చాలా పెద్ద మొత్తంలోని భూమాఫియా చేతిలో భూములు ఉన్నట్లుగా బిజినెస్ నివేదిక స్పష్టం చేస్తున్నాయి.**

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో అతి ముఖ్యమైన విభాగాలలో రెవిన్యూ వ్యవస్థ అత్యంత కీలకమైనది. పేదల భూములను ఆక్రమించుకోవడంలోనూ, ప్రభుత్వ భూములు నాక్రమించుకోవడంలోనూ రాజకీయ నాయకుల సహకారం అందిపుచ్చుకుని వారికి నచ్చిన విధంగా రెవెన్యూ రికార్డులను మార్చుడంలోనూ గుంటూరు జిల్లా మంగళగిరి, పల్నాడులోని

2 లో



## పునర్వినియోగ ఇంధన వనరులను వినియోగించుకోవాలి

– కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి నజీనా బేగం

2 లో

## ఏకగ్రీవ ఎన్నికపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు: లింగా బ్రహ్మయ్య

- నమ్మకానికి ప్రతిఫలంగా పదవీ, బాధ్యతలు
- దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అవకాశం రావడం గర్వకారణం
- రైతు కుటుంబం నుంచి వచ్చినవాడినే.. రైతులకు న్యాయం చేస్తా



**దుర్గి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు నూతన చైర్మన్ లింగా బ్రహ్మయ్య తెలిపారు. తెలుగుదేశం పార్టీలో 1982 సంవత్సరంనుంచి రూపాయి సభ్యత్వంతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, అప్పటినుంచి నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటివరకు పార్టీ నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదని, తన శ్రమను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రోత్సాహంతోనే ఈ బాధ్యతను స్వీకరించగలిగానని అన్నారు. యార్డ్ చైర్మన్‌గా తన పరిధిలోకి వచ్చే ప్రతి రైతు సమస్యను ప్రభుత్వ స్థాయికి తీసుకువెళ్లి, వారికి న్యాయం చేకూరేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చినవాడినని, రైతుల కష్టాలు తనకు తెలుసునని పేర్కొన్నారు. ఈ పదవిని తనకు అప్పగించినందుకు దుర్గి, కారంపూడి, రెంటచింతల మండల ప్రజలకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆధునిక హంగులతో తహశీల్దార్ కార్యాలయం



- నేడు కార్యాలయం ప్రారంభ మహోత్సవం
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** నూతన హంగులతో ఆధునికరించబడిన తహశీల్దార్ కార్యాలయం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్టు తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలతో, దాతల సహకారంతో కార్యాలయాన్ని ఆధునికికరణ చేసినట్లు తహసీల్దార్ చెప్పారు. స్థానిక కొత్తపేటలో 143ఏళ్ల చరిత్ర కలిగినఈ కార్యాలయం పైకప్పు వర్షానికి కారడం, చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, కార్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి కూర్చునేందుకు వసతి లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉండేవన్నారు. దాతల సహకారంతో తహశీల్దార్ కార్యాలయానికి చుట్టూ నూతనంగా ప్రహరీగోడను ఏర్పాటు చేయడంతో పాటు ప్రాంగణంలో మూడు

2 లో

## ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి

- సురూర్ బి ఏబి ఉర్దూ మహోత్సవం సందర్భంగా పలు విభాగాల్లో పోటీలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉర్దూ అకాడమీ ఏర్పాటు అయ్యి 50 సంవత్సరాలు పూర్తి అయినసందర్భంగా ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి, ఉర్దూ భాషాభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసీం అన్నారు ఆదివారం గుంటూరు చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉర్దూ అకాడమీ సిబ్బందితో కలిసి వాల్ పోస్ట్ రిలీజ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ పాఠశాల అభివృద్ధికి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఉర్దూ పాఠశాలలో సురూర్ బి ఏబి ఉర్దూ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన 9 నుండి 12 తరగతి వరకు విద్యార్థులకు ఉర్దూ భాష అభివృద్ధిపై వ్యాసరచన పోటీలు, ఈనెల 17వ తేదీన ఉర్దూ కాలిగ్రఫీ కాంపిటేషన్ పోటీలు, ఈనెల 18వ తేదీన 20బి20 క్రికెట్ పోటీలు, ఈనెల 19వ తేదీన ఉర్దూ భాష అభివృద్ధిపై ర్యాలీలు

2 లో

# ఉర్దూ భాష అభివృద్ధికి, ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి



మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నట్లు అనంతరము వివిధ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన విజయవాడలోనితుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఫరూక్ సుబ్లి ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు కాబట్టి జిల్లాలోని ఉర్దూ ప్రధానోపాధ్యాయులు, ఉర్దూపాధ్యాయులు తప్పక ప్రోగ్రాములు నిర్వహించవలసిందిగా కోరుచున్నాను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఉర్దూ పాఠశాలలకు ఏర్పాటు చేయడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అదేవిధంగా ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని ఉర్దూ ఉపాధ్యాయులకు నవంబర్ 11వ తేదీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులు ప్రధానోత్సవం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, మంగళగిరి, తెనాలికి చెందిన ఉర్దూ అకాడమీ సిబ్బందితోపాటు సీనియర్లు షేక్ అక్బర్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పునర్వినియోగ ఇంధన వనరులను వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రత్యామ్నయ, పునర్వినియోగ ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి నజీనా బేగ%శీ% పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం, చలపతి ఫార్మసీ కాలేజీ సౌజన్యంతో జాతీయ ఇందన పరిరక్షణ దినోత్సవంను ఆదివారం నిర్వహించింది. ఇందులో భాగంగా గ్రీన్ ఇండియా రన్ ర్యాలీని ఎన్.టి.ఆర్ స్టేడియం నుండి హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం, నేతాజీ చెరువు ఎదురుగా వెళుతూ, తారకరామా నగర్ ఎక్స్టెన్షన్ వరకు నిర్వహించడం జరిగింది. ర్యాలీలో నజీనా మాట్లాడుతూ ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం, మొక్కలను విరివిగా నాటటం, స్థిరమైన విధానాల ద్వారా ఇందన పొదుపు పాటించాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని సంరక్షించేందుకు తోడ్పడుతుందని చెప్పారు. హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ రామ కోటేశ్వర రావు, పర్యావరణ విద్యా జిల్లా సమన్వయకర్త డి.తిరుపతి రెడ్డి, చలపతి కాలేజీ ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం వాలంటీర్లు, చలపతి ఫార్మసీ కాలేజీ విద్యార్థులు నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి మీడియా ప్యానలిస్ట్ చిట్టా అభినందనలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైయస్ఆర్‌సీపీ మీడియా ప్యానలిస్ట్‌లుగా నియమితులైన నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కర్ రెడ్డి కి పలువురు అభినందనలు తెలియజేశారు. ఆదివారం ఆయన నివాసంలో నియోజ కవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గొలమారి వెంకటరామిరెడ్డి,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ గుంటూరు జానీ, ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాస్ రావు,జిల్లాఎస్సీ సెల్ కార్యదర్శి పెద్దింటి నాగేశ్వరావు, జిల్లామహిళా అధ్యక్షురాలు యర్రం శ్రీలక్ష్మి, టౌన్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ స్వప్న రెడ్డి, జిల్లా మహిళా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వేముల శ్రీదేవి, భాష,మున్నా,ఆశిక్, నర్రా నాగేశ్వరావు తదితరులు పాల్గొని చిట్టా ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# నేడు జేపీఆర్ఎస్ కార్యక్రమం రద్దు: ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమం అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి, జిల్లా పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

## ఆధునిక హంగులతో

# తహాశీల్దార్ కార్యాలయం

మొదటి పేజీ తరువాయి

సింహాల స్థూపం, జెండా ఆవిష్కరణకు అవసరమైన దిమ్మె , ఆహ్లాదకరంగా మొక్కలు నాటి కార్పెట్ వేయడంతో పాటు ప్రాంగణమంతా టైల్స్ తో చక్కగా తీర్చిదిద్దారు. కొత్తపేటలో 1887 లో బ్రిటిష్ కాలంలో నిర్మించిన భవనాల్లో ప్రభుత్వ కార్యాలయలు నడుస్తున్నాయి. అందులో ఉన్న తహాశీల్దారు కార్యాలయం పాత పడిపోవటంతో గత ఏడాది తహాశీల్దారు గా బదిలీపై ఇక్కడికి వచ్చిన కేవి గోపాలకృష్ణ చొరవచూపి కార్యాలయ ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కన్నులకు దేదీప్యమానంగా కనబడే విధంగా కార్యాలయానికి రంగులు వేయించడంతోపాటు, పై కప్పు మరమ్మతు చేయించారు. దీంతో కార్యాలయం రాజధాని అమరావతిలో ఉన్న భవనాలను తలపిస్తోంది. రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు ధీటుగా ఆధునికంగా తహాశీల్దారు ఛాంబర్, కంప్యూటర్ ల్యాబ్ , ఒక్కొక్క ఉద్యోగికి ప్రత్యేక టేబుల్స్ , ఉద్యోగుల వివరాలు తెలిసే విధంగా వారి హోదాతో కూడిన బోర్డులు, ఆయా పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారికి కూర్చునే%శీ%దుకు వేయిటింగ్ హాల్, మంచినీటి సౌకర్యం వంటివి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తహాశీల్దారు తెలిపారు. ప్రత్యేక సమావేశ మందిరం, వివిధ రకాల మొక్కలతో అన్ని హా%శీ%గులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న కార్యాలయా ప్రారంభోత్సవానికి విశిష్ట అతిథులుగా కేంద్ర గ్రామీణ కమ్యూనికేషన్ శాఖ మచ్చులు పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు కందులు దుర్గేష్, రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రెవెన్యూ ల్యాండ్స్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆంధ్ర ప్రదేశ్ జి. సాయిప్రసాద్, ప్రభుత్వ ముఖ్య ప్రత్యేక కార్యదర్శి, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి .జయలక్ష్మి, గుంటూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆసుతోష్ శ్రీ వాస్తవ, సబ్ కలెక్టర్ వి. సంజన సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కమ్మ శ్రీనివాసరావు ,గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పీఏ కిరణ్ కుమార్ తదితరులు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. తహాశీల్దార్ కార్యాలయం ఆధునికీకరణకు సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెనాలి మండల ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా తహాశీల్దారు కె వి గోపాలకృష్ణ కోరారు.

# స్థల వివాదం.. మహిళపై దాడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థల వివాదం నేపథ్యంలో మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తెనాలి మండలం మల్లేపాడు గ్రామానికి చెందిన చావలి రాజమ్మ, ఆమె బావ యేసోబుకు స్థల వివాదం ఉంది. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన రాజమ్మపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు ఆదివారం నమోదు చేసారు.

# రెవెన్యూ చుట్టూ కేంద్రీకృతమైన భూమాఫియా

మొదటి పేజీ తరువాయి

గురజాల నియోజవర్గంలోని వ్యాపారులదే అందివేసిన చేయి. రెవెన్యూ వ్యవస్థలో అటెండర్ నుండి మొదలుకొని రెవెన్యూ అధికారి వరకు ప్రతి ఒక్కరూ ఆమ్యామ్యాలు లేనిది పని చేయరు. రెవెన్యూ కార్యకలాపాలను, రెవిన్యూ లో జరిగే అక్రమాలను మసిబూసి మారేడు కాయ చేయడానికి అధికార పార్టీలోని రాజకీయ ప్రముఖులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ, సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారి అక్రమాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. గతంలో రాజకీయ వ్యవహారాలు రెవెన్యూ విభాగాలలోనికి వచ్చేవి కావు. ఈ మధ్యకాలంలో కూటమి ప్రోతం వచ్చాక పార్టీలతో పని లేకుండా పైసలు ఇస్తే ఎవరికైనా పని చేసే విధంగా రెవిన్యూ వ్యవస్థ తయారయింది.

మండల స్థాయిలో తహసిల్దార్ మొదలుకొని రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులను అధికారం డబ్బును ఆశ చూపెట్టి భయపెట్టి లోపరుచుకున్న కొందరు వ్యాపారులు అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రభుత్వ అసైన్డ్ భూములను, చెరువు పోరంబోకు భూములను, ప్రభుత్వ భూములను, దేవదాయ శాఖకు చెందిన భూములను స్వాధీనం చేసుకుని రెవెన్యూ రికార్డులు మార్చుకున్నట్లుగా ఆధారాలతో సహా ఉన్నప్పటికీ రెవిన్యూ అధికారులు తామేమి చేయలేమని గతంలో జరిగాయని చేతులెత్తేస్తున్నారు. దీంతో గత ఏడాదికాలం పైగానే గుంటూరు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు బాధితులు బారులు తీరుతున్నారు. జిల్లా, డివిజన్, మండలం కు సంబంధించిన అధికారులను కలిసి వారి సమస్యలను ఏ కరువు పెడుతున్నారు. అయినప్పటికీ అధికారుల స్పందన అంతంత మాత్రమే ఉంటుంది. కొందరు అక్రమార్కులు జిల్లా కోర్టులను దాటి హైకోర్టుల వరకు వెళ్లి ఆక్రమిత భూములకు సంబంధించిన స్టే ఆర్డర్లు తెచ్చుకుంటున్న పరిస్థితి గుంటూరు, పల్నాడు జిల్లాలలో ఉంది. అయినప్పటికీ జిల్లా కలెక్టర్ లు రెవెన్యూ భూములు ఆక్రమణకు గురైన సందర్భంలో సహకరించిన అధికారులపై చర్యలు తీసుకునేందుకు ముందుకు రాకపోవడం బాధితులను మరింత దిగ్భ్రాంతికి గురిచేస్తుంది.

## పెరుగుతున్న భూ ఆక్రమణల కేసులు..

గుంటూరు పల్నాడు జిల్లాల పరిధిలోని రూరల్ ప్రాంతాలలో ఉన్న దాదాపు అన్ని పోలీస్ స్టేషన్లను భూ ఆక్రమణకు సంబంధించిన కేసులు ఉండడంతో కొందరు పరిష్కారం చేయగా. మరికొందరు సివిల్ పంచాయతీలో మేము తలదూర్చబోమంటూ కోర్టులకు సంప్రదించమని పోలీసులు సలహాలు ఇచ్చి బయటకు పంపిస్తున్నారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. కొందరు రైతుల పొలాలను కాల్ చేశారు మరికొందరు రికార్డులు తారుమారు చేశారు దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది వందేళ్ల క్రితం నాటి ఆర్ఎస్ ఆర్ రికార్డును కూడా మాయం చేసిన పరిస్థితి పల్నాడు గుంటూరు జిల్లాలలో ఉంది. పి జి ఆర్ ఎస్ లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల కేసుల వరకు పెండింగ్లో ఉండగా ఒక గుంటూరు పల్నాడు జిల్లాల పరిధిలోని దాదాపుగా 500 సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. వందల సంఖ్యలో ఫిర్యాదు ఉన్నప్పటికీ గుంటూరు పల్నాడు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణదారులపై కేసు నమోదు చేయడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు ఎవరికి అర్థం కావడం లేదని బాధితులు వాపోతున్నారు.

## మా పొలం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి రికార్డులు మార్చారు..

బొల్లాపల్లి మండలం లాలిపురం గ్రామానికి చెందిన రామావత్ బాలు నాయక్ అనే వ్యక్తికి చెందిన సుమారు జగన్ మీద భూమిని అదే గ్రామానికి చెందిన వైసిపి నేత స్థానిక జడ్పిటిసి సహకారంతో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆపై రెవెన్యూ రికార్డులు మార్చుకున్నట్లుగా బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటికే బాధితుని తండ్రి పేరుతో పాస్ పుస్తకాలు, సహారా సహకార బ్యాంకులో రుణాలు, సిస్తులుగా కట్టిన రసీదులు ఉన్నప్పటికీ అప్పటి జడ్పిటిసి సహకారంతో వైసిపి నాయకులు బక్క చిక్కిన రైతుగా ఉన్న బాలు నాయక్ పై దౌర్జన్యం చేసి ఇప్పటికి అదే పొలం ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్నారు. సదురు జడ్పీటీసీ పైన, ఆక్రమణదారుపైన ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోగా బాధితునికే భయపెట్టి వెనక్కి పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ కొలత వేయించి ఇస్తామని డిఆర్ఓ చెప్పినప్పటికీ పని జరగలేదని, ఆక్రమణదారుల మీద సహకరించిన వారి మీద కేసులు నమోదు చేయలేదని అవినీతి అధికారుల పనితీరుపై బాధితులు విమర్శలు గుర్తించారు.



పిజిఆర్ఎస్ అర్జీలు స్వీకరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ (దాచిన చిత్రం)

# స్వర్ణాంధ్ర సాధనలో నూతన జాతీయ విద్యా విధానం ప్రముఖ పాత్ర

**-ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ జీ**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధన లో నూతన జాతీయ విద్యా విధానం ప్రముఖ పాత్ర పోషిస్తుందని భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ జీ అన్నారు. తాడేపల్లి కేఎల్ విశ్వవిద్యాలయంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభ్యాస వర్గ (స్టేట్ ఫ్యాకల్టీ ట్రెనింగ్)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం - 2020 తీసుకువచ్చిందన్నారు. ఉద్యోగాలను సృష్టించి దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అయిదేళ్లలోనే నూతన విద్యా విధానం సత్ఫలితాలు ఇస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని చూడబోతున్నామని అన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ,విలువలు, మానవీయత ఆధారంగా విద్యా విధానం ముందుకు వెళ్లాలని తద్వారా భారత్ విశ్వ గురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతీయ విద్యా వ్యవస్థను ఆధునీకరించడంలో ప్రాచీన భారతీయ విజ్ఞాన వ్యవస్థ, భారతీయ వారసత్వాన్ని గుర్తించాలన్నారు. ఈ విధానంపై ఎప్పటికప్పుడు వర్క్ షాపు ల ద్వారా అధ్యాపకులకు అప్డేట్ లు అందిస్తున్నామన్నారు. ఏబీఆర్ఎస్ఎం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంస్థ అని, భారతదేశంలో ప్రాథమిక దశ నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు 15 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, వీవీ లక్ష్మీ నారాయణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కే మధుమూర్తి , ప్రొఫెసర్ రాజశేఖర్ రావు, ప్రో ఛాన్సలర్, కేఎల్ విశ్వవిద్యాలయం , రామకృష్ణ మిషన్, విజయవాడకు చెందిన సీతాకాంత్, విజయవాడకు చెందిన ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ఈ రెండు రోజుల వర్క్ షాపు లో నూతన జాతీయ విద్యా విధానం అందిస్తున్న చక్కని ఫలితాలను విస్తృతంగా విశ్లేషించారు.

**అధ్యాపకుల సమస్యల వెంటనే పరిష్కరించండి**

కేఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ప్రాంత అభ్యాస్ వర్గలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు ఇంటర్మీడియట్ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ లోని ఉన్నత విద్యా రంగంలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పైన చర్చించి ప్రాంత అభ్యాస్ వర్గ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె .మధు మూర్తి కి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో అధ్యాపకులను వెంటనే నియమించడం, అధ్యాపకుల పదోన్నతుల కోసం కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ నిర్వహించేలా విశ్వవిద్యాలయాలను ఆదేశించడం, వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల కు జీతాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 110 అమలు, ఇంజనీరింగ్ అడ్మిషన్లకు ముందే డిగ్రీ కళాశాల ప్రవేశాలు నిర్వహించడం, నూతన జాతీయ విద్యా విధానములో కొత్త పాఠ్యాంశాలను రూపొందించడంలో ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేయడం, ప్రతి నెల 1 వ తేదీన జీతాలు



విడుదల చేయడానికి సరైన చర్యలు తీసుకోవడం, మంచి మౌలిక సదుపాయాలు, భవనాలను పొందడానికి కొత్తగా స్థాపించబడిన విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులను విడుదల చేయడం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయాలకు శాశ్వత వైస్ ఛాన్సలర్ల ను నియమించడం వంటి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వంతో చర్చించి తర్వాత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి. రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డి ఎస్ వి ఎస్ బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి రాజశేఖర్, డాక్టర్ కాశి బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,డిగ్రీ కళాశాలల విభాగం, ప్రొఫెసర్ ముప్పాల లక్ష్మణ్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంజనీరింగ్ కళాశాలల విభాగం శరత్, రాష్ట్ర అధ్యక్షుడు ఇంటర్మీడియట్ విభాగం డాక్టర్ ఎం వి నర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంటర్మీడియట్ విభాగం వివిధ విశ్వవిద్యాలయాల డిగ్రీ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది అధ్యాపకులు ఏ బి ఆర్ ఎస్ ఎం ప్రాంత అభ్యాస వర్గలో పాల్గొన్నారు.

## నగరమంతా వీధి దీపాల వెలుగులతో కళ కళలాడాలి

**- అధికారులను ఆదేశించిన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలన్నీవెలిగేలా విభాగాధిపతులు, సీనియర్ అధికారులతో పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ విధులు కేటాయించబడిన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, నగరంలోని ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈల)ల పరిధి వారీగా వీధి దీపాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు సంబంధిత విభాగాధిపతులు, సీనియర్ అధికారులకు ప్రత్యేకంగా పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో రాత్రి సమయంలో తప్పనిసరిగా పర్యటించి, వీధి దీపాల వాస్తవ స్థితిగతులను సమగ్రంగా పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో ఉన్న మొత్తం వీధి దీపాల సంఖ్య, సక్రమంగా పనిచేస్తున్న దీపాల సంఖ్య, పనిచేయని లేదా మరమ్మతులు అవసరమైన దీపాల వివరాలు, అలాగే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాల సంఖ్యను స్పష్టంగా గుర్తించి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వీధి దీపాల సక్రమ నిర్వహణ ప్రజా భద్రత, రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా, నేరాల నియంత్రణలోనూ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కనుక వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతతో విధులు నిర్వహించాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు స్పష్టం చేశారు. పనిచేయని వీధి దీపాలను తక్షణమే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట్ల కొత్త లైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**- అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలి**



**తెనాలి, మేజర్ న్యూస్ :** వలివేరు మాదిగలపై దాడి చేసిన కుర్రె అప్పిరెడ్డి, కుర్రె సందీప్ రెడ్డి పై అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఉన్నం ధర్మారావు మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ డిమాండ్ చేశారు. తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు రెడ్డియ్యను ధర్మారావు మాదిగ, మోహన్ మాదిగ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాదిగ మాట్లాడుతూ దాడి జరిగి 48 గంటలు గడచినా నిందితులు ఇంతవరకు అరెస్ట్ చేయలేదని, పోలీసుల నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. ముద్దాయిలపై అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయని పక్షాన ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పిరెడ్డి ధాన్యం నిల్వ చేసేందుకు పంచాయతీ చెరువును ఆక్రమించుకుని గూడాని నిర్మించి అక్రమంగా అనుభవిస్తున్నాడని చెప్పారు. మాస్ రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ మాట్లాడుతూ అప్పిరెడ్డి గూడంలో ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ట్రాక్టర్ తో తీసుకెళ్లే సమయంలో ట్రాక్టర్ ప్రహరీ గోడకు తగులడంతో రెడ్డియ్యపై విచక్షణారహితంగా దాడి చేయడం హేమమైన చర్య అని అన్నారు. బాధితులకు న్యాయం జరగని పక్షాన ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ, సన్నీ మాదిగ, వలివేరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సన్మానం**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరులోని కన్నా ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన (1999-2000) బ్యాచ్ 10 వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఓ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనలో విద్యాబుద్ధులు నేర్పిన గురు అయిన కన్నా స్కూల్ అధినేత కన్నా మాస్టర్ ను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పురస్కరించుకొని ప్రాథమిక స్థాయిలో పాఠాలను బోధించిన కన్నా మాస్టర్ ను సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు కన్నా మాస్టర్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం విద్యార్థులు తమను సత్కరించి గురు భక్తిని చాటుకున్న వారిని అభినందించడంతో పాటు మరోసారి ఆశీస్సులు అందిస్తున్నట్లు తెలిపారు. చదువు పూర్తయి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఒకే చోట కలుసుకొని తరగతి గదులు అనుభూతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థి అయిన విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించుకోవడం ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో గురువుని చులకనగా చూడటం లాంటివి చూస్తున్నామని అది సభ్య సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. గురువు అంటే



దేవునితో సమానమని అది తెలుసుకొని నడిచిన రోజు సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గురువుల పట్ల విద్యార్థులు అంకితభావంతో మెలగాలన్నారు. పూర్వ విద్యార్థులందరూ ప్రయోజకులైన తర్వాత ఒకే వేదికన అందరూ కలుసుకోవడం నేడు అపురూప దృశ్యం అన్నారు. తమ పాతికేళ్ల ప్రస్థానం నేస్తాలతో పంచుకుని అరుదైన సమ్మేళనం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అన్నారు. చిన్ననాటి మిత్రుల ఆలింగనాలు,కరచాలనాలు, స్నేహితులకు పెట్టుకున్న నిక్ నేమ్స్ తో మళ్లీ వాళ్ళను పిలవడం, కల్మషంతో లేని మనసుతో మాట్లాడుకునే కార్యక్రమంగా చెప్పవచ్చు అన్నారు. ఈ సమ్మేళనాలు ఇలాంటి కార్యక్రమాలను అందరూ తప్పనిసరిగా స్వాగతించాలి, అభినందించాలి, భావితరాలకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలవాలన్నారు. అలాగే ఒకరికొకరు తోడుగా ఉన్నామని సందేశం సభ్య సమాజానికి అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, రాంసింగ్, అశోక్ ఆనంద్ స్నేహితులు, బంధుమిత్రుల తదితరులు పాల్గొన్నారు.


## నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జీఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శతస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడ తో పాటు అవసరమైన మాలుగు సదుపాయం కల్పించడం కోసమే ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని వారు వెల్లడించారు.

# నగర సమస్యల పరిష్కారానికై పౌర నిఘా అవసరం

**– ఓరుగంటి నారాయణరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు**



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం ఎదుర్కొంటున్న త్రాగునీటి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికై పౌర సంస్థలతో కూడిన పౌర నిఘా అవసరమని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీ గుంటూరులోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సందర్భంగా నగర అభివృద్ధిలో పౌర సంస్థల భాగస్వామ్యం పై సదస్సు జరిగింది. ఓరుగంటి నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో రక్షిత మంచినీరు సరఫరాలో నెలకొని ఉన్న లోపాల కారణంగా ప్రజలు మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని, ప్రకాశం బ్యారేజీ నుండి మంగళగిరి వరకు కొంతమేర ఉన్న ఓపెన్ ఛానల్ వలన నీరు వ్యర్థాలతో కలుషితమౌతుందని, కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి నెల శుభ్రపరచకపోవడం వలన గుంటూరు నగర ప్రజలు రక్షిత మంచినీటికి నోచులేక పోతున్నారన్నారు. దాదాపు 10 కి పైగా ఓవర్ హెడ్ ట్యాంకుల పైకప్పులు పడిపోవడం వలన పక్షుల, కోతుల వ్యర్థాలు, కళేబరాలతో నీరు కలుషితమౌతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన వీటికి ప్రత్యమ్నాయ మార్గాలను చూపాలన్నారు. గుంటూరు కార్పొరేషన్ సిబ్బంది యొక్క అవినీతి, అలసత్వం వలన నగర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రముఖ వైద్యులు డాఎం ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ 80 శాతానికి పైగా జబ్బులు కలుషిత నీరు, కలుషిత ఆహారం వలన సంభవిస్తున్నాయని, నగర ప్రజలకు రంగు ,వాసన లేని స్వచ్ఛమైన త్రాగునీటిని అందించవలసిన బాధ్యత కార్పొరేషన్ సిబ్బందిదేనని వివరించారు. ప్రజలపై పన్నుల భారాన్ని పెంచుతున్నప్పటికీ కనీస సదుపాయాలు కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ 2024 నివేదిక ప్రకారం అవినీతి విషయంలో ప్రపంచంలో 180 దేశాలలో భారతదేశం 96వ స్థానంలో ఉందని, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ లోని శాసనసభ్యుల్లో 138 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని వివరించారు. అధికార, రాజకీయ అవినీతి ద్వారా ప్రజల కనీస అవసరాలు తీరడం లేదన్నారు. బలమైన పౌర సమాజాన్ని నిర్మించి పౌర సంస్థల ఐక్య కృషితో అవినీతికి వ్యతిరేకంగా పని చేయాలన్నారు. గుంటూరు నగరంలో దాదాపు 20 పౌర సంస్థలు వివిధ కోణాలలో కృషి చేస్తూ ప్రజాభ్యున్నతకి పాటుపడుతున్నారని తెలిపారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ మాట్లాడుతూ సమాజంలో నేడు ఏదైనా కరువైందంటే అది సామాజిక బాధ్యతేనని, సమాజం పరిపూర్ణంగా, పరిపక్వంగా ఉండాలంటే నైతిక, సామాజిక విలువలు పెంపొందించాలన్నారు. ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా పరుచూరి పరందామయ్య, అధ్యక్షులుగా ఓరుగంటి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రేకపల్లి రామ్ కుమార్, బత్తుల సురేష్ బాబు, వాకా వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి రాఘవరావు, కార్యదర్శులుగా తమ్మా ధనుంజయ రెడ్డి, చావా శివాజీ, కొరటిపాటి పావని, కోశాధికారిగా నందూరి ఆనంద కృష్ణ లతోపాటు మరో 34 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్. ఎస్.భారవి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేత సిహెచ్ .పరమేశ్వర రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్ నేత టి. చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నేత సయ్యద్ ఆదం సాహెబ్, ఎన్.జి.ఓ కాలనీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుబ్బాయమ్మ, సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ నేత ఎన్. అరవింద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గోరంట్ల వెంకట్రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## పి.జి.ఆర్.ఎస్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

**– పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు**

**– "మీకోసం" వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాలలోను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.


## ఘనంగా పోతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకల నుదుగ్గిరాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు . రైలు పేటలో అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళు లర్పించారు క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి పోతినేని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. .ఈ సందర్భంగా శ్రీనివాసరావు కు. మండల నాయకులు పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం అన్న క్యాంటీన్ వద్ద ప్రత్యేక పదార్థాలతో ఏర్పాటు చేసిన వంటకాలను నిరుపేదలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేస. 0నేని శ్రీ అనిత, ఎంపీపీ షేక్ జబీన్, ఏఎంసీ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, టి అశోక్, డి సి చైర్మన్ ,జి అనిల్, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మి ,దేవరపల్లి చంటి, నందిపాటి జోగారావు ,ఎం అశోక్ ,పోసానా అప్పారావు, చిలువూరు శేషగిరి ,ఎద్దు ప్రసాద్ కే.సం నేని వాసు బాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ విలాస్ ఆర్ఓబి జరుగుతున్న పనులు చూసి వైసీపీ నేతలు మాట్లాడాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శంకర్ విలాస్ ఆర్ఓబి పైన వైసీపీ నేతలు అవగాహన ఉండి మాట్లాడుతున్నారో అవగాహన లేక మాట్లాడుతున్నారో వైసీపీ నేతలు ఒకసారి తెలుసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు వైసిపి నేతల మానసిక స్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. రూ.160 కోట్లతో 2015లోనే అనుమతి వచ్చిందని అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతున్నారు. 2019 వరకు మీ ప్రభుత్వం అధికారంలో ఉంది అప్పుడు మీరు ఏంచేశారని ప్రశ్నించారు. గుంటూరు నగరంలో మీరు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయకపోగా ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు కెళ్తుంటే అది ఓర్వలేని మీరు ఎందుకు నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. చేతనైతే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి తప్ప ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. గుంటూరుని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నటువంటి పార్లమెంటు సభ్యులు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని చూసి పని చేసేవారు ఎలా ఉంటారో ఒకసారి చూసి నేర్చుకోవాలన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబి త్వరలోనే అడ్డంకులని అదిగమించి బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని, గుంటూరు ప్రజలందరికీ అందుబాటులోకి వస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆదివారం పత్రికా ముఖంగా ప్రశ్నించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, అధికారులు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన మంగళగిరిలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ బి. సత్య యేసు బాబు, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ లతో కలిసి ఆదివారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా పోలీస్ నియామకం చేపట్టడం అందులో ఎంపికైన ఆరు వేల ఒక వంద మంది అభ్యర్థులకు మంగళగిరి 6వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ లో 16వ తేదీన నియామక పత్రాలు అందించనున్నారు. ఇందులో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొని అభ్యర్థులకు నియామక పత్రాలు అందించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను తనిఖీ చేసి ఎటువంటి లోపాలు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వచ్చే అభ్యర్థులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరిశోధ్య లోపం లేకుండా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగు నీటి ఏర్పాట్లు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో నాలుగు అంబులెన్సులు, సరిపడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాహనాలకు, వచ్చే బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. నియామక పత్రాలు స్వీకరించుటకు వచ్చే అభ్యర్థులను ఎయిమ్స్ బ్లాక్ వన్, టు ఎదురుగా ఉన్న గేట్ గుండా సభ వేదిక వద్దకు ప్రవేశ మార్గం కల్పించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, ఎస్.ఎస్.జి అదనపు సంచాలకులు మల్లిఖార్జున, అదనపు ఎస్పీలు హనుమంతు, రమణ మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి సునీత, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరణ

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొత్తపేటకు చెందిన ఈశ్వరమ్మ అనే వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి తెంచుకొని పరారయ్యాడు. వృద్ధురాలు ఈశ్వరమ్మ ప్రతి రోజూ ఉదయం తన నివాస గృహం సమీపంలోని అమ్మవారి గుడి ఎదుట శుభ్రం చేసి ముగ్గు వేసి వస్తుంటుంది. ప్రతి రోజు మాదిరి ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయం ఎదుట ముగ్గు వేసి ఇంటికి తిరిగి నడుచుకుంటూ వస్తోంది. అదే సమయంలో ఓ గుర్తు తెలియని దుండగుడు ద్విచక్ర వాహనం పై వచ్చి ఆమె మెడలోని రూ. 13లక్షల విలువైన 96 గ్రాముల బంగారు గొలుసును తెంచుకుని పరారయ్యాడు. బాధితురాలు ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

## త్రికోటేశ్వర వెంచర్ ను ప్రారంభించిన డాక్టర్ చదలవాడ ఆదిత్య



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ దగ్గర కొత్తగా ప్రారంభమైన త్రికోటేశ్వర వెంచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు ప్రముఖ డాక్టర్ చదలవాడ ఆదిత్య, డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు. మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ నేత నక్కా ఆనందబాబు చేపట్టిన ఈ వెంచర్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా మారనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా భవానీల ఇరుముడి కార్యక్రమం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని రాజీవ్ గృహకల్ప రోడ్డులోని శ్రీ కాళీమాత ఆలయం ఆవరణలో ఆదివారం మండలం పాటు కఠోర నియమనిష్టలతో దీక్షలు పూర్తి చేసుకున్న భవాని మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా భవాని చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జంజనం వెంకట సాంబశివరావు (జేఎస్ఆర్) హాజరై బంధాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. బూసిరాజు సాంబయ్య గురు భవాని మాలాధారణ భవానీలకు ఇరుముడులు కట్టారు. సుమారు 200 మంది భవానీలు ఇరుముడులు కట్టించుకున్నారు. భవానీ లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. దీంతో జై భవాని, జై జై భవాని అంటూ భవానీల నినాదాలతో ఆలయం అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. అనంతరం మాలాధారణ భవానీలు బంధాలతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ సన్నిధికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పీ వెంకటేష్ గురు భవాని, శివకాళి గురు భవాని, బూసిరాజు శివ గురు భవాని, శేఖర్ గురుభవాని, మున్నంగి నవీన్ గురు భవాని, అద్దేపల్లి శ్రీనాథ్ గురు భవాని, సంతోష్ కు మార్ గురు భవాని, బాల గురవయ్య గురుభవాని తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పిపిపి విధానంలో నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాల న్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పల్నాడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు భైరా పట్టం రామకృష్ణ పెదకూర పాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జివో నెం. 590తో పాటు గతంలో తీసుకొచ్చిన జీవోలు 107, 108లను రద్దు చేయాలని కోరారు.పిపిపి విధానం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య,విద్య దూరమవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు,ఉద్యోగ భద్రత, రిజర్వేషన్ హక్కులు దెబ్బతింటాయని ఆయన హెచ్చరించారు.నూతన మెడికల్ కాలేజీల ను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిసెంబర్ 18న రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటిం చి ప్రజలు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ని కలిసిన విద్యాశాఖ అధికారులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయుని మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామారావు ఈ కార్యక్రమంలో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పల్నాడు జిల్లా ని విద్యారంగంలో అగ్రగామిగా నిలపాలని పల్నాడు జిల్లాలో వినుకొండ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిల పాలని పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భారీ మొత్తంలో నగదు బహుమతులు సదర పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాల విషయంలో భారీగా నిధులు సమకూరుస్తానని ఈ విధంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని పలు సూచనలు చేయడం జరిగింది. దీనికి డీఈఓ ప్రతిస్పందిస్తూ ఉపాధ్యాయులతో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనలు ప్రకారం పటిష్టమైన ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరావు పల్నాడు జిల్లా అధ్యక్షులు పోలవరపు మరియ రాజు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గద్దె రామకోటేశ్వరరావు ఎన్ టి ఏ సీనియర్ నాయకులు నెట్టెం రాజా చౌదరి ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ ఎన్ టి ఏ నరసరావు పేట మండల అధ్యక్షులు ఆనంద్ కుమార్ బొల్లాపల్లి మండల కార్యదర్శి ప్రసన్న రక్షణా టీచర్ హున్యా నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోవాలి – డీఎస్పీ జనార్దనరావు





**తెనాలి మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ బి జనార్దనరావు హెచ్చరించారు. ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని సూచించారు. తొలుత ఆయన రికార్డులను పరిశీలించారు. సీఐ నాయబ్ రసూల్ ను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ బి జనార్దనరావు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేకాట నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. గంజాయి అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. గంజాయి కేసులు నమోదు పి మందిపై నమోదు చేసినట్లు చెప్పారు. రికార్డుల పరిశీలనలో ఎక్కువగా 498 ఏ కేసులు నమోదు అవుతున్నట్లు గుర్తించామన్నారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని సీఐను ఆదేశించారు.

### విద్యార్థి చదువుకు ఎస్ఐ శ్రీనివాసరావు సాయం

రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు దాతృత్వం చాటుకున్నారు. కొల్లిపర మండలం ఈమని గ్రామానికి చెందిన విద్యార్థిని విమోచన ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు ఆపేసింది. చదువుపై ఆసక్తి ఉన్నా కుటుంబ పోషణ నిమిత్తం పనికి వెళ్లుచున్నది. ఆమె చదువు నిమిత్తం ఎస్ఐ శ్రీనివారవు తన వంతు సాయంగా రూ.10 వేలు సీఐ నాయబ్ రసూల్ చేతుల మీదుగా అందించారు. ఎస్ఐ దాతృత్వం పట్ల పలువురు అభినందించారు.

## ఘనంగా టీడీపీ నేత పోతినేని జన్మదిన వేడుకలు – వృద్ధులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ






**మంగళగిరి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర, షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో పోతినేనికి శాలువా కప్పి భారీ పాదినాకు దండ వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోతినేని శ్రీనివాసరావు ఇటువంటి జన్మ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజల ఆశీస్సులు, భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పోతిన శ్రీనివాసరావు చేసిన సేవా కార్యక్రమాలను, టిడిపి అభివృద్ధి చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. పోతినేని శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర తమ సొంత ఖర్చులతో తెనాలి రోడ్డు వద్ద గల ముక్తినాథ్ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, సుఖమంచి గిరిబాబు, ఆళ్ల శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, రాఘవరావు శ్రీనివాసరావు, మల్లాది శ్రీనివాసరావు, షేక్ సుభాని, షేక్ మౌలాఖాన్, ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని ఆయన నివాసంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసారు. మంగళగిరి తెనాలి ఫ్లైవర్ వద్ద బైపాస్ రోడ్ వెంబడి ఉన్న బేతస్ద ప్రార్థనా మందిరంలో ఆదివారం టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ సీనియర్ నాయకులు గోవాడ దుర్గారావు, టీడీపీ నియోజకవర్గ అంగన్వాడీల కార్యనిర్వాహణ కార్యదర్శి గోవాడ వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పోతినేని పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, టీడీపీ కృష్ణ బలిజ రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు హాజరయ్యారు. పాస్టర్ ఎన్ విజయ్ రాజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గోవాడ రవి, టీడీపీ నాయకులు వాకా మాధవరావు గౌడ్, గోసాల రాఘవ, కొండమల సైమన్, చింతా వెంకటేశ్వరరావు, షేక్ సుభాని, జమ్ముల శ్రీనివాసరావు, మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతినేని శ్రీనివాసరావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజాసేవలో నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్న పోతినేని శ్రీనివాసరావు మరింత ముందుకు సాగుతూ, ఉన్నత పదవులు అధిరోహించాలని బత్తుల హరిదాసు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆనంద్ కృష్ణ, నరేష్, రత్నబాబు తదితరులు ఉన్నారు.

ఎంఎంఆర్ స్టేడియం ఆవరణలో ఆదివారం తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి, స్టేడియం దోనర్ పోతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను స్టేడియం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోతినేని మోహనరావు కట్ చేశారు. అనంతరం పలువురు స్టేడియం ప్రతినిధులు, టీడీపీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ఇన్చార్జి కొత్తపల్లి శ్రీనివాసరావు, స్టేడియం ప్రతినిధులు, టీడీపీ నాయకులు డాక్టర్ టీ రాఘవ, డాక్టర్ తుంగల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, వల్లూరి రామకోటేశ్వరరావు, నల్లగంద మల్లికార్జునరావు, కాటూరి రాము, వుడతా శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మురళీకృష్ణ, మేడూరి బ్రహ్మాజీ, దోనే బుజ్జి, ఎస్కే సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మన శరీరంలోని అనేక వ్యాధులకు మూలం జీర్ణాశయమే

## -జీర్ణాశయ వైద్య నిపుణులు, డాక్టర్ బి.సాయికృష్ణ





**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మన శరీరంలో అనేక వ్యాధులకు మూలం జీర్ణాశయమేనని ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బి. సాయికృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో సర్వీస్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జీర్ణాశయ వ్యాధులపై శాస్త్రీయ అవగాహన సభ- ఉచిత వైద్య సలహా శిబిరంలో డాక్టర్ బి. సాయికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .సభకు సర్వీసు హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డా. బి. సాయికృష్ణ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేటి సమాజంలో చాలామంది గుండె ,మెదడు సంబంధ వ్యాధులపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారని ,ఆ అవయవాల వ్యాధులకు కారణమవుతున్న జీర్ణాశయ వ్యాధులపై దృష్టి కేంద్రీకరించడం లేదన్నారు. మనం తీసుకునే ఆహారం, అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. నేడు మనం సహజ సిద్ధ ఆహారాన్ని తీసుకోవడం మాని,కృత్రిమ పద్ధతుల్లో తయారుచేసిన ,నిల్వ ఉంచిన ఆహారం నుఎక్కువగా తీసుకోవడం జరుగుతోందన్నారు. అంతేగాక ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా విచక్షణారహితంగా మందులు వాడటం జరుగుతోందన్నారు. వీటివల్ల జీర్ణాశయంలోని మంచిని కలుగజేసే బ్యాక్టీరియా నశించి పోతున్నాయన్నారు. వ్యాధుల కారక ప్రమాదకర బ్యాక్టీరియా పెరిగిపోతుందని అన్నారు. ఈ బ్యాక్టీరియా అనేక వ్యాధులకు కారణమవుతుందన్నారు. నెలల తరబడి శరీరంలో యాసిడ్ ను తగ్గించే మందులు వాడటం ఏమాత్రం మంచిది కాదన్నారు. దీనివల్ల ఆహారం అరుగుదలలో అనేక మార్పులు వస్తాయన్నారు. జీర్ణాశయంలోయాసిడ్ తగ్గిపోవడం వల్ల అనేక ప్రమాదకర సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి అన్నారు .మంచి బ్యాక్టీరియా నశించి పోవడం, హానికర బ్యాక్టీరియా పెరుగుదలకు కారణం అవుతుందన్నారు. అందువల్లనే వైద్యుని సలహా లేకుండా ఎలాంటి మందులు వాడడం మంచిది కాదన్నారు. అలా వాడితే మన జీర్ణాశయమును మనమే పాడు చేసుకుని ,వ్యాధులను కొని తెచ్చుకున్నట్లు అవుతుందన్నారు. పురుషులతో పోల్చితే చాలామంది మహిళలలో ఎక్కువగా గాల్ బ్లాడర్ లో స్టోన్స్ (రాళ్లు) వస్తున్నాయని అవి పైత్యరస నాళం లో అడ్డుపడినప్పుడు గాని, ఇన్ఫెక్ష న్ కు గురై నొప్పి ఉన్నప్పుడు గానీ గాల్ బ్లాడర్ ను తొలగించవలసి వస్తుందన్నారు. ఇప్పటిదాకా గాల్ బ్లాడర్ లో రాళ్ల ను కరిగించే మందులు ఏమి రాలేదన్నారు. పచ్చకామెర్లు కు నాటు వైద్యమును నమ్మి, లివర్ వ్యాధులను ముదర పెట్టుకోవద్దన్నారు .ఎవరైతే ప్రతిరోజు మానసిక ఆందోళన, ఒత్తిడిలకు గురవుతుంటారో వారిలో ఎక్కువగా ఇరి టబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) గురికావడం జరుగుతోందన్నారు .ఫ్యాటీ లివర్ ఎక్కువమందిలో నేడు కనిపించడం జరుగుతుందని, అధిక బరువు కలిగి ఉండటం, ఆహార నియమాలు పాటించకపోవడమే అందుకు కారణమన్నారు. అధిక బరువు అంటే ఊబకాయం తగ్గించటం ,ఆహార నియమాల ద్వారానే తగ్గించగలమన్నారు. మద్యపానం చేసేవారిలో లివర్ వ్యాధులతో పాటు ప్యాంక్రియాటిక్ వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. మనం తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, మద్యపానం ధూమపానం వంటి దువ్యసనాలకు దూరంగా ఉండడం వల్ల మన శరీరంలోని ప్రతి అవయవాన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంపు చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నేటి ప్రజలు ఆరోగ్యం పరిరక్షణపై తప్పక దృష్టి పెట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. వ్యాధులు నిర్ధారణకు, చికిత్సకు అయ్యే ఖర్చును సామాన్యులు భరించలేనంతగా పెరిగిపోయినందున ,ఆరోగ్య పరిరక్షణ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఎంత మంది ఆరోగ్యంగా ఉంటే అంతగా ఆ కుటుంబం అభివృద్ధి చెందవచ్చునన్నారు. ప్రతి వ్యక్తికి ఆరోగ్యం ప్రధాన అంశం కావాలన్నారు. వ్యాధుల నిరోధంలో ప్రతి ఒక్కరు శాస్త్రియ అవగాహన కలిగి ఉండి నప్పుడే అదే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మల రాణి ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేకల రామారావు, ఎన్ .సాంబశివరావు ,చావా శివాజీ ,సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు. -డాక్టర్ టి సేవకుమార్, వ్యవస్థాపకులు ,ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, గుంటూరు.

# సాతులూరులో చైత్ర బేకరీ ప్రారంభం లో పాల్గొన్న ప్రముఖ డాక్టర్ చదలవాడ ఆదిత్య



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో ఆదివారం చైత్ర బేకరీ నూతనంగా ప్రారంభమైం ది. నరసరావుపేట మూడో వార్డుకు చెందిన నరసింహ రావు ఆహ్వానం మేరకు నరసరావు పేట శాసనసభ్యు లు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు ప్రముఖ డాక్టర్ చదలవాడ ఆదిత్య బేకరీని లాంఛ నంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ డాక్టర్ రాం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ బేకరీ ప్రారంభంతో గ్రామస్థులకు నాణ్యమైన బేకరీ ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాట్స్ ప్రతిభా అవార్డు కు ఆనంద్ ఎంపిక



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** అయా రంగాల్లో ఉత్తమ సేవలందించే వారికి నార్త్ అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అందించే ఉత్తమ సేవ పురస్కారానికి పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ) ఉపాధ్యాయులు, వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్ ఎంపికయ్యారు.ఈ మేరకు నాట్స్ ప్రతినిధులు మెయిల్ ద్వారా సమాచారం అందించినట్లు ఆదివారం ఆనంద్ కుమార్ తెలిపారు.వారధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ స్థాపించి గత 5 ఏళ్ళుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నార్త్ అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఈ ఏడాదికి దాచేపల్లి ఎంపీపీ (స్పెషల్) ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తగరం ఆనంద్ కుమార్ ను ఎంపిక చేసినట్లు,ఈ నెల 17 వ తేదీ గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో జరిగే కార్యక్రమంలో నాట్స్ ప్రతినిధులు అవార్డు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆనంద్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలిపారు.యూటీఎఫ్ దాచేపల్లి మండల కార్యదర్శి ఆనంద్ కుమార్ కు అవార్డు రావడం పట్ల యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ పిడుగురాళ్ల పట్టణ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష, కార్యద ర్శులుగా శ్రీరామ్, నజీర్ మాట్లా డుతూ.. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 18వ తేదీన జరప తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ పిడుగురాళ్ల పట్టణ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామ్, నజీర్ ఎన్నికయ్యారని మేకపోతుల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఏఎస్ఎఫ్ పిడుగురాళ్ల పట్టణ కమిటీ సమావేశంలో ఏఎస్ఎఫ్ పిడుగురాళ్ల పట్టణ కమిటీ సమావేశంకు ఆయన అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థి సమస్యల పై నిరంతర పోరాడుతున్న సంగం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలన్నారు. పిడుగురాళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సిపిఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, సిపిఐ పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పిడుగురాళ్ల పట్టణ ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ గా చదలవాడ శ్రీరామ్, వైస్ ప్రెసిడెంట్ గా పి బాలాజీ, కార్యదర్శిగా షేక్ నజీర్, సహాయ కార్యదర్శిగా ఎస్కే ఇస్మాయిల్, కోశాధికారిగా గణేష్ ఎన్నికయ్యారు.

# సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్షులుగా- నాగరాజు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ అధ్యక్షులుగా క్రోసూరు మండల తహసిల్దార్ వివి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మొత్తం 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 11మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా క్రోసూరు తహసిల్దార్ వివి నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా బి సుబ్బారావు (సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బి.సుబ్బారావు), ఉపాధ్యక్షులు ఎన్ ధనలక్ష్మి (పెదకూరపాడు తహసిల్దార్), ఓఎస్ రాజశేఖర్ (ఒఎస్ సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం)లు ఎన్నికయ్యారు కార్యదర్శిగా డి.వెంటేష్ (జే ఎ ఆర్డీవో కార్యాలయం సత్తెనపల్లి) సంయుక్త కార్యదర్శులు గా ఎస్.శ్యామలత (ఉప తహసిల్దార్ పెదకూరపాడు), కేవీ నరసింహా రెడ్డి (సీనియర్ అసిస్టెంట్ ఆర్డీవో కార్యాలయం సత్తెనపల్లి), కోశాధికారి గా షేక్ జానీ భాష (ఉప తహసిల్దార్ అచ్చంపేట) కార్యనిర్వాహక సభ్యులు గా టి.హైమారావు,(జే ఎ ముప్పాళ్ళ తహసిల్దార్ కార్యాలయం ముప్పాళ్ళ) ఎన్ రత్నకుమార్ (జే ఎ తహసిల్దార్ కార్యాలయం అమరావతి), జిల్లా కౌన్సిలర్ గా జి.అనిత (జే ఎ తహసిల్దార్ కార్యాలయం (క్రోసూర్ ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముప్పాళ్ళ తహసిల్దార్ కె నగేష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్తెనపల్లి ఆర్డీవో జీ రమణకాంతరెడ్డి ఎన్నికల అధికారి కె నగేష్ లు అభినందించారు.

# గిరిజన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

## - అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గిరిజన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య గిరిజన విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రికలను, కరపత్రాలను ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు.మైదాన ప్రాంత గిరిజనుల రాజకీయ రిజర్వేషన్ల సాధనకై అన్ని జిల్లాలలో గిరిజన ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 20 లక్షల పైబడి మైదాన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని అన్నారు. మా గిరిజనుల బాధలను, సమస్యలను, హక్కులను చట్టసభల్లో వినిపించే నాయకత్వం కోసం ఈ ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ హక్కుల సాధనకై డిసెంబర్ 28వ తేదీన గుంటూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా నలుమూలల ఉన్న గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షులు దుర్గా నాయక్, లీగల్ అడ్వైజర్ అంజి నాయక్, నాయకులు, కళ్యాణ్, భాస్కర్, సతీష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ర్యాలీని విజయవంతం చేద్దాం



**మాచవరం, మేజర్ న్యూస్ :** గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి .సోమవారం ఉదయం 10:00 గంటలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను స్థానిక లింగంగుంట్ల లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయము నకు తరలించు సందర్భంగా జరగనున్న భారీ ర్యాలీలో పాల్గొంటారు.మాచవరం మండల వై యస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు , అన్ని విభాగాల అధ్యక్షులు, అన్ని కమిటీల సభ్యులు , అభిమానులు ప్రజలందరూ సోమవారం ఉదయం 10:00 గంటలకు స్థానిక లింగం గుంట్ల లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా వైసీపీ మండల కన్వీనర్ మద్దు. ప్రసాద్ తెలిపారు.

# కళ్లంలో ఏపి మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు కళ్లం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నందు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మరియు ఐ ఓ టి రంగాలలో విద్యార్థులకి అవగాహన కార్యక్రమం లో భాగంగా ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు వివిధ నూతన ఆవిష్కరణలు పై అవగాహన నిర్వహించారు అని కళాశాల డైరెక్టర్ డా!!! మొవ్వ ఉమాశంకర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ 3 వ సంవత్సరం విద్యార్థులకు ఈ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ వాహనం అన్ని సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంత్ర పరికరాలతో కూడిన విజ్ఞాన సహకారాల తో కూడిన అవగాహన అందించారు. 25 మంది విద్యార్థులు సమూహం సభ్యులకు ఒకసారి పై సాంకేతిక అంశాల పై అవగాహన మరియు శిక్షణ ఇచ్చారు. మొత్తం 150 మంది విద్యార్థులు ఈ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ వాహనం లో సాంకేతిక అంశాల పై అవగాహన పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డాక్టర్ సతీష్, డాక్టర్ రత్నం మరియు కళాశాల ఉపాధికల్పన అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరుణామయుడు క్రీస్తు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

## ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సర్వ మానవ సమాన త్వం శాంతి, సహ నం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పేర్కొన్నారు.శారదా కాలనీ 31వ లైన్ లోని షెకీనా మినిస్ట్రీస్ చర్చి నందు దేగల యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షెకీనా మినిస్ట్రీస్ చర్చి నందు చర్చి పాస్టర్ జీ. విజయ్ కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ చేతుల మీదుగా చర్చిలో 100 మంది క్రైస్తవ మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర రోజు క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపు కోవాలని తమ సందేశంలో పేర్కొన్నారు. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమ ,కరుణ కలిగి ఉండాలన్నారు. క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసు కోవాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అందరూ దేవుడి ప్రేమతో మెలగాలన్నారు.క్రీస్తు లోక రక్షణకోసం రక్తం చిందించారన్నారు. క్రీస్తు బోధనల్లో ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడడం, సహాయం చేయడం ప్రతి ఒక్కరు మంచి మార్గంలో జీవితం గడిపే విధంగా క్రీస్తు బోధనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డా.అన్వేష్ కుమార్, దేగల యూత్ జిమ్ సునీల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు అండగా ఉంటా - ఎమ్మెల్సీ ఆలపాటి

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు





**తెనాలి, మేజర్ న్యూస్ :** ది పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను పట్టణంలోని జయప్రకాష్ నగర్ లోని జియోన్ ఫైత్ సిటీ చర్చి వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బిషప్ పాముల పరం జ్యోతి అధ్యక్షత వహించారు. క్రిస్మస్ సందేశాన్ని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్ క్రిస్మస్ అందజేశారు. ప్రార్థన పూర్వకంగా ప్రారంభమైన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, తెదేపా పట్టణ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్, సేవ రత్న శుద్ధపల్లి నాగరాజు హాజరయ్యారు. అసోసియేషన్ కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత క్రిస్మస్ ట్రీ ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ పాముల పరంజ్యోతి మాట్లాడుతూ సేవకులకు విరివిగా మేలు చేసి సహాయకులుగా ఉండాలన్న ఉద్దేశంతో ది పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలిని ప్రారంభించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో పాస్టర్లకు చేయూతనిచ్చే కార్యక్రమాలను మరింత విరివిగా కొనసాగిస్తామని వెల్లడించారు. పాస్టర్లకు నూతన వస్త్రాలు, నిత్యవసర సరుకులు, నగదు పారితోషకాన్ని అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయగా వాటిని అతిథుల చేతుల మీదుగా అందచేయించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ అందరూ క్రీస్తును వారి హృదయాలలోకి ఆహ్వానించుకోవాలని వెల్లడించారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న సూక్తిని మరువరాదన్నారు. రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సేవకులకు తన వంతుగా అండగా ఉంటానన్నారు. క్రీస్తు మార్గాన్ని అందరూ ఆచరించాలని వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవ మతం కాదని ఒక గొప్ప విశ్వాసం అని తెలిపారు. మహాకవి గుర్రం జాషువా ఆకలిని జయించానని అనేకసార్లు చెప్పటం జరిగిందని అందుకు ఆయన పొందిన జ్ఞానం ఎంతగానో దోహద పడిందని తెలిపారు. పాస్టర్లు సమాజంలో మార్పు కలిగించే నిర్దేశకులుగా ఉండాలని ఆకాంక్షించారు. క్రీస్తు గొప్ప మహిమగల దేవుడు అని వెల్లడించారు. క్రీస్తు చెప్పిన దయ జాలి కరుణ శాంతి ప్రజలకు ఉండాలన్న అంశాలను పాస్టర్లు విరివిగా సమాజంలోకి తీసుకెళ్లాలని సూచించారు. తనకు తానుగా ప్రక్షాళన చేసుకుంటే నిజ క్రైస్తవ ఆరాధకులుగా ఉంటారని పేర్కొన్నారు. నేటికీ సమాజంలో అసమానతలు ఉన్నాయని అవి తొలగిపోయి అందరూ సంతోషంగా ఉండాలని అప్పుడే క్రీస్తు మరణానికి ఓ సార్థకత ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ సువర్ణ రాజు, సభ్యులు రెవరెండ్ అన్నం ఆదం, విలియం కేరి, పాస్టర్ పి ఏసేపు, పాస్టర్ జె శ్రీకాంత్, రెవరెండ్ ఎం షడ్రక్, రెవరెండ్ గడ్డం జాన్ బాబు, బ్రదర్ సాల్మన్ అన్న, బిషప్ జే ప్రభుదాసు, బిషప్ చిలుక జాన్ వరప్రసాదరావు, రెవరెండ్ టి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అంబటికి కేంద్ర మంత్రి పేమ్మసాని గురుంచి మాట్లాడలే అర్హత లేదు

## -ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు లో ప్రజలు ట్రాఫిక్ సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్నారని శంకర్ విలాస్ బ్రిడ్జి వెడల్పు చేస్తే సమస్యలు తగ్గుతాయని శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. పనులు చక్కగా సాగుతున్నాయి, బ్రిడ్జి పనులు తొరగా పూర్తి అవుతున్నాయి, దాన్ని చూసి మీరూ మీ ప్రభుత్వం ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. దుర్మార్గంగా పేమ్మసాని వ్యవహారిస్తున్నారని అంటున్నారు అలా మాట్లాడడం మీకు ఎ మాత్రం తగదు. ప్రమ్మసానికి అవగానా లేదు అనుభవం లేదు డబ్బుందని అహం అంటున్నావు, అవి ఎమైనా మీరు ఇచ్చారా, అయన కస్టపడి సంపాదించుకొన్నారు, మీలాగా పక్కదారులు తొక్కి అయన ఈ స్థాయికి రాలేదు. చాలా కస్టపడి వచ్చారు.ఆయన్ని అనే ముందు మీకు అన్ని అనుభవాలు ఉన్నాయి కదా.. మరి మీ ప్రభుత్వంలో గడిచిన ఐదు ఏళ్లలో ఏమి అభివృద్ధి చేసారో గుర్తు చేసుకోవాలని, అభివృద్ధి చేసే వారి మీద బురద చల్లడం మానుకోవాలని అంబటికి హితవు పలికారు.

# మాచవరం ఎస్సై తిరుపతిరావు బదిలీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న తిరుపతిరావు ను నరసరావుపేట డిఎస్పి ఆఫీసు కు బదిలీ చేస్తూ పన్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. మాచవరం నూతన ఎస్సైగా పవన్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపడతారని సమాచారం.

# నూతనంగా ఎస్ఎస్ వాటర్ ప్యూరిఫైర్ షాపు ప్రారంభం

## - ప్రోప్రైటర్ సైదావలి






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-1 కెనరా బ్యాంక్ ఎదురు నందు ఎస్ ఎస్ వాటర్ పూరీఫైర్ షాపును నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ వాటర్ ప్యూరిఫైర్ ప్రోప్రైటర్ సైదావలి మాట్లాడుతూ మా షాపు నందు అన్ని రకాల బ్రాండెడ్ వాటర్ ప్యూరిఫైర్ లు అందుబాటులో లభించునని ఆయన తెలిపారు. నగర ప్రజలు మా షాపుకు విచ్చేసి క్రిస్మస్ నూతన సంవత్సర ఆఫర్లను ఉపయోగించుకోవాలని వాటర్ ప్యూరిఫైర్ పై 20 శాతం డిస్కౌంట్ ఆఫర్ అందిస్తున్నట్లు సైదావలి తెలిపారు. మా షాపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల వాటర్ ప్యూరిఫైర్ ల కు సంబంధించిన సర్వీసు, ఇన్స్టాలేషన్ కస్టమర్ లకు అందించడంలో ఎప్పుడు అందుబాటులో ఉంటామని, కస్టమర్లు దేవుళ్ళుగా భావించి ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్యూరిఫైర్ కి సంబంధించిన వారంటీలను గ్యారంటీగా అందిస్తామన్నారు. పరిశుభ్రమైన మంచినీటిపై అవగాహన పెరిగాక అందరి ఇళ్లలోనూ వాటర్ ప్యూరిఫైర్లు, ఆర్ఓ మిషన్ లు ఉంటున్నాయని, వీటిని ఏళ్ల తరబడి వాడేయటం కాకుండా వీటి పని తీరు గమనించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ ఓ మెషిన్ లో ఉండే సెకండరీ ఫిల్టర్ ని మూడు నెలలకు ఒకసారి, ప్రైమరీ ఫిల్టర్ ని ఏడాదికోసారి మార్చుకోవాలన్నారు. ట్యాంక్ నుంచి నేరుగా నీటిని తీసుకునే వాటికి.... మోటార్ వేసినప్పుడు ఆర్ ఓ ను ఆఫ్ చేసి ఉంచి. ట్యాంక్ నిండిన తర్వాత ఆన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆర్ ఓ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూనే దానిలో ఉండే వాటర్ ట్యాంక్ ను కూడా శుభ్రం చేసుకోవాలన్నారు. దీని వలన దానిలో మలినాలు చేరే అవకాశం తక్కువగా ఉంటుందని, తాజా నీటిని తాగ వచ్చున్నారు. ప్యూరిఫైర్ ట్యాంకును ఎప్పటికప్పుడు నిమ్మ చెక్కతో శుభ్రం చేసుకోవాలని, దీని వల్ల ట్యాంక్ లో ఉండే సూక్ష్మ క్రిములు నశించడమే కాకుండా నీటికి మంచి రుచి వస్తుందన్నారు.నగర ప్రజలు మా షాపుకు విచ్చేసి ఈ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్ ఎస్ వాటర్ ప్యూరిఫైర్ ప్రోపరేటర్ సైదా వలి తెలిపారు.

# హిందూ సమ్మేళనం యొక్క కరపత్రాలను విడుదల చేసిన ఆర్ఎస్ఎస్ పెద్దలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈనెల అనగా డిసెంబరు 21-12-2025 ఆదివారము NSP మైదానమునందు జరగబోవు హిందూ సమ్మేళనము యొక్క కరపత్రము ఈరోజు గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానము నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన వినుకొండలో ఉన్నటువంటి 41 కుల సంఘముల పెద్దలు మరియు ఆర్ఎస్ఎస్ పెద్దలు విశ్వహిందూ పరిషత్ పెద్దలు దేవాలయ కమిటీ పెద్దలు వివిధ సత్సంగముల నుంచి మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరూ కూడా ఈ హిందూ సమ్మేళనమును విజయవంతం చేయవలెనని ఆకాంక్షించారు. అలానే హిందూ సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షులు అయినటువంటి సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ గడప లోపలే కులం - గడప దాటితే హిందువులం. మనమంతా హిందువులం బంధువులం అదే అదే మన సంబంధం అదే అదే మన అనుబంధం అనే నినాదంతో కులాలు పార్టీలు ప్రాంతాలు వర్గాలు వేరు అయినప్పటికీ హిందువులందరూ ఒకే తాటిపైకి రావలసిన ఆవశ్యకతను వారు తెలియజేశారు. అలానే ఆ విధంగా మనమందరము కలిసికట్టుగా లేకపోతే భవిష్యత్తులో హిందువులు అనేవాళ్ళు ఉండేవారట అని చరిత్రలో రాసుకోవడం తప్ప మన ఆస్తులను దేవాలయాలను మన ఆడబిడ్డలను సంస్కృతి సాంప్రదాయాలను మనము కాపాడుకోలేము ఇతర మతాలను గౌరవిద్దాం మన హిందుత్వాన్ని ఆచరిద్దాము. ఈ కార్యక్రమంలో మన వినుకొండ నుండి 32 వార్డుల నుండి పదివేల మందికి పైగా హిందూ బంధువులు హాజరు అవుతారు అని ఆశిస్తూ దానికి తగినటువంటి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమా అనంతరము అన్న ప్రసాద కూడా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నటువంటి హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు భాగవతుల రవికుమార్ కార్యదర్శి కోట వెంకట ప్రకాష్ బాబు సహాయ కార్యదర్శి మాలేపాటి భాస్కర్ రెడ్డి మరియు ఎండ్లూరి లక్ష్మణ కిషోర్ మరియు రెడ్డి బంగారయ్య కంచర్ల వీరభద్రాచారి గజవల్లి పవన్ ఇమ్మడి శెట్టి మల్లికార్జున రావు మరియు అన్ని కుల సంఘ పెద్దలు పాల్గొన్నారు నగరంలోని పెద్దలు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలియజేసినారు.


# సిపిఐ పార్టీ శాత వార్షికోత్సవ సభ ను జయప్రదం చేయండి

## - సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా నరసరావు పేట లోని లెనిన్ నగర్ పెద్దచెరువు సిపిఐ ఆఫీస్ దగ్గర సిపిఐ శత వార్షికోత్సవ సందర్భంగా జెండాని సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లెబో యిన వెంకటేశ్వర్లు మరియు సిపిఐ సీనియర్ నాయకులు ఆత్మకూరు సీతారామరాజు కోసూరు అక్కయ్య గార్లకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 1925 డిసెంబర్ 26న స్థాపించి డిసెంబర్ 26 నాటికి వందేళ్ళు పూర్తి చేసుకుంటుంది. ఈ 100 సంవ త్సరాల్లో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎన్నెన్నో ప్రజా సమస్యలు పరిష్కారం చేసిన టువంటి చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని పోరాటాలు కొనసాగించిన పార్టీ సిపిఐ అని తెలంగాణ సాయుధ పోరాటం కేరళలో రైతాంగ పోరాటం నడిపినట్టు పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐ సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనా రాయ ణ రాజు మాట్లాడుతూ నరసరావుపేట నియో జకవర్గంలో అనేక భూపోరాటాలు అనేక కాలనీ లను నిర్మాణాలు చేసినటువంటి పార్టీ సీపీఐ అని లెనిన్ నగర్ లో మాజీ కౌన్సిలర్ మల్లె పోయిన వెంకటేశ్వర్లు ఆత్మకూరు సీతారామ రాజు కోసూరు అక్కయ్య ఇంకా అనేకమంది లెనిన్ నగర్ అభివృద్ధికి కృషి చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు రోడ్లు నిర్మాణం అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత సిపిఐ కి దక్కుతుం దని అన్నారు నాగార్జునసాగర్ కోసం ఎన్నో పోరాటా లు నిర్వహించిందని రైతాంగ కార్మిక కర్షక మహిళా విద్యార్థి యువజన సంఘం ఏర్పాటు చేసి వాళ్ళ హక్కుల కోసం నిలబడినటువంటి పార్టీ సిపిఐ అన్నారు. డిసెంబర్ 22 న నరసరావుపేట నియోజక వర్గ శాత వార్షికోత్సవ సభ జరుగుతుందని ఈ సభ లో రాష్ట్ర జిల్లా నాయ కులు పాల్గొంటారని కావున యావన్మంది పార్టీ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఆత్మకూరు మదన్మోహన్ రాజు, రమేషు మహేంద్ర వర్మ, ఆదిత్య ఉదయ్, చిట్యాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో ఎమ్మెల్యే యరపతినేని చే బీసీ లకు పెద్ద పీట



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం ప్రజా పరిషత్ ఎన్నికల్లో సామాన్య రైతు కుటుంబానికి చెందిన యాదవ మహిళకు ఎంపీపి అవకాశం కల్పించిన గురజాల శాసనసభ్యులు, యరపతినేని శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు, అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కుల కృష్ణ యాదవ్ అన్నారు. సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి పట్ల మీ అచంచలమైన నిబద్ధత మాకు స్ఫూర్తిదాయకం. యాదవ సమాజం తరఫున మీ నాయకత్వానికి సదా రుణపడి ఉంటాము అని ఆయన అన్నారు. బీసీల హక్కులు, అభివృద్ధి అవకాశాల పట్ల విస్తృత దృష్టి కలిగిన నాయకుల వల్లే బీసీల నిజమైన అభ్యున్నతి సాధ్యమవుతుంది. ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా మీలాంటి అరుదైన, బలమైన, ధృడమైన నాయకత్వం గురజాల ప్రాంతంలోని బీసీ వర్గాల అదృష్టం అని గర్వంగా చెపుతున్నమని అని అన్నారు. బీసీలు అంటే ఓట్లు కాదు - నియోజకవర్గ భవిష్యత్తు అని భావించే మీలాంటి నాయకుడు ఉన్నన్ని రోజులు, బీసీ వర్గాల గళం ఎప్పటికీ బలంగా, గర్వంగా వినిపిస్తూనే ఉంటుంది అన్నారు. బీసీ వర్గాల అభివృద్ధిని మాటల్లో కాదు, చేతల్లో చేసి చూపిస్తుంటే - మీ నాయకత్వ పటిమకు శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. మీపట్ల మాకు ఉన్న గౌరవం, నమ్మకం మరింత పెరిగింది. మీ పట్ల మా యువ నాయకుడు నిఖిల్ బాబు పట్ల యరపతినేని కుటుంబం పట్ల మా బాధ్యత కూడా మరింత పెరిగింది అని అన్నారు. బలమైన నాయకుడు తోట చంద్రయ్య యాదవ్ మీద కుతంత్రాలు చేసి, కుత్తుకలు కోసి బీసీల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి, భయపెట్టి, లొంగదీసుకోవాలనే వైఎస్ఆర్‌సిపి మనస్తత్వానికి పూర్తి భిన్నంగా - బీసీ వర్గాన్ని ప్రేమతో ఆకట్టుకొని, ఆర్థిక - రాజకీయ - సామాజికంగా ఎదగటం మాత్రమే నిజమైన మార్గమని మీరు చూపిస్తున్న విధానం భవిష్యత్ తరం యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు. 35 ఏళ్లగా మీరు చూపుతున్న అరుదైన నాయకత్వబలం, ధైర్యం, బీసీ వర్గాలకు కొండంత అండగా నిలబడే మీ పటిమకి కృష్ణ యాదవ్హృదయపూర్వక నమస్కారాలు. అందుకే మీరు ఎప్పటికీ మా పెద్దన్న అని ఆయన అన్నారు.

# మాచవరం పాతపాటేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూజలు




**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో గల పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారి కి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి నూతన వస్త్రాలు వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఆదివారం కావడంతో అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త పొట్టి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## ఎన్నారై ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చిన కాకాని ఎన్నారై కళాశాల, సూపర్ స్పెషాలిటీ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎన్నారై యాజమాన్యం తెలిపింది. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు గ్రామస్తులతో కలసి వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, కిడ్నీ,నడుము, వెన్నుపూస సంబంధిత వ్యాధులు, జనరల్ మెడిసిన్,చిన్నపిల్లల విభాగం, ఈఎన్టీ, కళ్ళు,గైనకాలజీ విభాగం, జనరల్ సర్జరీ, కీళ్ళు, ఎముకలు, చర్మ వ్యాధులు విభాగాలు నుండి సీనియర్, జూనియర్ వైద్యులు, పీజీ విద్యార్థులుతో పాటు 120 మంది వైద్యులు, 200 మంది సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 1200 మందికి వైద్య సేవలతో పాటుగా ఈసీజీ, కార్డియాక్ ఎకో, అల్ట్రాసౌండ్, రక్త పరీక్షలు చేసి అవసరమైన మందు లను రోగులకు అందించినట్లు తెలిపారు. డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరి ంటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, సీనియర్ రేడియాలజీ వైద్యులు డాక్టర్ అంకమరావు మరియు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## నిందితుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు



**గుంటూరు సిట్ మేజర్ న్యూస్ :** ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు శ్రీనివాసరావు పేటకు చెందిన జక్కా నాగేశ్వరరావును ఆదివారం అరెస్టు చేసి రిమాడ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు సృష్టించిన, పాల్గొన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని చట్టరీత్యా చర్యలు చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీ

### విజయవంతం చేయాలని విడుదల రజిని విజ్ఞప్తి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మంత్రి వర్యులు విడదల రజిని ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 10:00 గంటలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను స్థానిక లింగంగుంట్ల లోని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయము నకు తరలి వెళుతున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు, సమాజ సేవకులు, అభివృద్ధిని కాంక్షించే వారి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల అధ్యక్షులు, అన్ని కమిటీల సభ్యులు, అభిమానులు ప్రజలందరూ రేపు ఉదయం 10:00 గంటలకు స్థానిక లింగం గుంట్ల లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు.

## సినీ పరిశ్రమలో విక్టరీ వెంకటేష్ కు ప్రత్యేక స్థానం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** తనకు మాత్రమే సొంతమైన విలక్షణమైన నటనతో హీరో విక్టరీ వెంకటేష్ సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సంగడిగుంటలో ఘనంగా వెంకటేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. దగ్గుబాటి యువసేన నాయకుడు సుబ్బారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి , బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పాత్రలో పరకాయ ప్రవేశం చేసి తన నటనతో ప్రేక్షకుల్ని మరో ప్రపంచంలోకి తీసుకెళ్లటంలో వెంకటేష్ ది మెదటి స్థానమన్నారు. ఇమేజ్ చట్రంలో చిక్కుకోకుండా అవకాశమొచ్చిన ప్రతీ పాత్రకి న్యాయం చేసిన విలక్షణ నటుడు వెంకటేష్ అంటూ కొనియాడారు తానొక అగ్రహీరోని అన్న గర్వం ఏ మాత్రం లేకుండా అందరితో వెంకటేష్ సరదాగా ఉంటారన్నారు. వెంకటేష్ ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాధాకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. అనంతరం సినీ పరిశ్రమలో వెంకటేష్ సాధించిన రికార్డుల పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బద్రి , తోట పవన్ , నాజర్ వలి , అనిల్ , సురేష్ , గోపి, లక్కీ , వెంకటేష్, సాంబయ్య , నిరంజన్ , స్టూడియో బాలాజీ , జక్కా రాఘవులు ,తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లలో ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం

### – ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల మేజర్ న్యూస్ :** పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు కంటున్న బంగారు కుటుంబాల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం కేసీపీ సిమెంట్స్ ఆధ్వర్యంలో స్థానిక కేసీపీ ఆడిటోరియంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కార్యక్రమాల్లో భాగంగా 45 మంది శిక్షణ పొందిన మహిళలకు దాదాపు రూ. 6 లక్షల విలువ చేసే కుట్టు మిషన్లను ఉచితంగా అయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జీఎం వెంకటరమణ, హెచ్ ఆర్ మేనేజర్ ఉదయ్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని జయప్రదం చేయండి

### నగరం, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి షేక్ నూరీ ఫాతిమా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుంటూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సేకరించిన కోటి సంతకాల ప్రతులను సోమవారం గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపుటకు సోమవారం ఉదయం 9:00 గంటలకు బ్రహ్మానంద రెడ్డి స్టేడియం దగ్గర నుండి గార్డెన్స్ లోని జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నగర, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి షేక్ నూరీ ఫాతిమా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బైక్ ఢీకొని బాలుడికి గాయాలు

**తెనాలి, మేజర్ న్యూస్:** బైక్ ఢీకొని బాలుడు గాయాలపాలైన ఘటన పై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఐతానగర్ కు చెందిన ఐదేళ్ల బాలుడు ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన సముద్రాల చంటి బైక్ తో ఢీ కొట్టడంతో గాయాలపాలయ్యాడు. కుటుంబ సభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాలుడి తండ్రి మహేష్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసారు.

## మెకానికల్ లు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

- ఆటోనగర్లో స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- గుంటూరు మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మెకానిక్ లకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని, ఆటోనగర్లో స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో నిర్వహించిన 21వ వార్షికోత్సవ కార్యక్రమానికి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనాలైనా, యంత్రాలైనా తయారు చేసిన తర్వాత మెకానిక్ ల అవసరం తప్పనిసరి అని పేర్కొన్నారు మెకానిక్ లు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ వృత్తిలో పట్టు సాధించాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలలో స్కిల్ కమ్యూనికేషన్స్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొన్ని రోజుల క్రితం కోయంబత్తూర్ లో పర్యటించానని,, అక్కడ అత్యంత పొడవైన బ్రిడ్జికి ఒక మెకానిక్ పేరు పెట్టారని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే నసీర్ వివరించారు. యంత్రం తయారయ్యాక మెకానిక్ ల పాత్ర చాలా ప్రముఖంగా ఉంటుందని, దీన్ని బట్టి అర్ధమవుతుందని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మెకానిక్ ల కోసం ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పీపీపీపై కేంద్ర నిర్ణయం అభినందనీయం

- విధ్వంస పాలకులకేం తెలుసు దార్శనిక ప్రయోజనాలు
- పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దార్శనికతతో పీపీపీ విధానాన్ని రాష్ట్రం అమలు చేస్తుంటే ఆ విధానాలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కూడా అనుసరించడం ఎంతో అభినందనీయమని నరసరావుపేట లోని టీడీపీ పార్టీ కార్యాలయం లో పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం మీడియాకు తెలిపారు. చంద్రబాబు ముందుచూపు చర్యలు దేశానికే సమర్ధనీయ మని పార్లమెంట్ స్థాయీ సంఘం సిఫార్సులతో మరోసారి రుజువైం దని పేర్కొన్నారు. పీపీపీ విధానంతో రాష్ట్ర వైద్యరం గలో పెనుమార్పులు చోటు చేసుకుని ప్రజలకు మరింత సౌకర్యవం తంగా వైద్య సేవలు అందుతా యన్న దురుద్దేశం తోనే జగన్ అండ్ కో మెడికల్ కళాశాల విష యంలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగ స్వామ్యం తో రాష్ట్ర వైద్యరంగంలో వచ్చే సత్ఫలి తాలు ప్రజలకు చేరువకాకూడదనే సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని ఆయన వెల్లడించారు. ఫేక్ సంతకాలు, కుత్రిమ ఉద్యమాలు, నకిలీ ధర్నాలతో ప్రజలు జగన్ రెడ్డి పార్టీని ఎప్పుడో ఛీ కొట్టారని, ఎంత విషప్రచారం చేసినా ఎవరూ నమ్మరని ఆయన చెప్పుకొచ్చారు. కోట్ల రూపా యలు ఖర్చు చేసి వైద్య విద్య అభ్యసిం చడం కోసం మన విద్యార్థులు విదేశా లకు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా రాష్ట్రం లోనే ఉన్నతమైన ప్రమాణాలతో నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని వివరించారు. మెడికల్ సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందు బాటులో ఉంటాయనే కనీస ఆలోచన కూడా లేకుండా వైసీపీ చేస్తున్న కుట్రలకు కేంద్రం చెంప చెల్లుమనిపించేలా నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు సమాజానికి నిజమైన స్ఫూర్తి

### ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో సక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా రూపకల్పన చేసి విభిన్న ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన సక్షం సంస్థతో పాటు మొత్తం నిర్వాహక బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. సాధారణంగా వేదికపై కూర్చున్న వారు “మేము మీకు ఏం చేయగలము” అనే మాటలకే పరిమితమవుతారని, కానీ తాను మాత్రం ఈరోజు మీ నుంచి నేర్చుకోవడానికి, మీ స్ఫూర్తిని గ్రహించడానికి ఈ వేదికపైకి వచ్చానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు వెనక్కి తగ్గకుండా, అవకాశాలను వెతుక్కుంటూ సమాజంలో మీకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్న విభిన్న ప్రతిభావంతులే నేటి సమాజానికి నిజమైన ఆదర్శప్రాయులు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సక్షం సంస్థ ద్వారా తన నియోజకవర్గానికి సంబంధించిన వివరాలను తెలుసుకునే అవకాశం లభించిందని, పాలసీ మేకింగ్ అయినా, నియోజకవర్గ స్థాయిలో చేయగలిగే సహాయం అయినా తన పరిధిలో ఉన్న ప్రతి అంశంలో విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. సదరం సర్టిఫికెట్ల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, అర్హత ఉన్నవారికి సరైన శాతం సర్టిఫికెట్లు అందకపోవడం, బెడ్ రిడెన్ స్థితిలో ఉన్నవారు సర్టిఫికెట్లు పొందలేని పరిస్థితులు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. గతంలో సర్టిఫికెట్లు, పెన్షన్ల విషయంలో పారదర్శకత లేకపోవడం వల్ల అనర్హులకు లబ్ధి చేకూరిన పరిస్థితులు ఉన్నాయని, వాటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువచ్చి పరిమిత ఆసుపత్రులకు మాత్రమే అధికారం ఇచ్చిందని చెప్పారు. అయితే ఈ విధానంలో కూడా బెడ్ రిడెన్ వారికి ఇబ్బందులు ఉన్నాయని గుర్తించామని, రానున్న రోజుల్లో ప్రభుత్వం తరపున మరింత సౌకర్యవంతమైన, ఉపయోగకరమైన విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. అలాగే ఇతర దేశాల్లో ప్రత్యేకంగా విభిన్న ప్రతిభావంతుల కోసం ఉద్యోగావకాశాలు, నైపుణ్యాభివృద్ధి విభాగాలు ఏర్పాటు చేసి, వారికి ఉపాధి కల్పించే సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తున్న విధానాలను పరిశీలించామని, అలాంటి మంచి విధానాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేసి, విభిన్న ప్రతిభావంతులు నిజంగా సమాజానికి ఎంత ప్రత్యేకమైనవారో చూపించేలా ప్రజాప్రతినిధులుగా తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## మా పెద్దాయనకు దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రావడం గర్వకారణం

- కూటమి ప్రభుత్వం సరైన వ్యక్తిని ఎన్నుకుంది.
- రైతు కుటుంబం నుండి వచ్చిన లింగా బ్రహ్మయ్యకు రైతు కష్టాలు తెలుసు
- బ్రహ్మయ్యను సన్మానించిన టిడిపి బీసీ నాయకులు.

**దుర్గి మేజర్ న్యూస్ :** రైతు కుటుంబం నుంచి వచ్చి పార్టీ పుట్టిన దగ్గర నుండి నేటి వరకు సేవలందిస్తున్న ముటుకూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు లింగా బ్రహ్మయ్య కు దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని అప్పగించడం పట్ల గర్వంగా ఉంది అని ముటుకూరు టిడిపి బీసీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు రైతుల కష్టాలు తెలుసని, కూటమి ప్రభుత్వం సరైన వ్యక్తిని ఎందుకుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు బట్టు కృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు



గోసుల వెంకట్రామయ్య, గోసుల అశోక్, గోసుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవి కన్నా బాధ్యతే గొప్పదనే కార్యకర్తలే పార్టీ బలం

## 20వ డివిజన్ టీడీపీ నేతలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి 20వ డివిజన్ కమిటీ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే ప్రతి ఒక్కరి ప్రధాన బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గతంలో కమిటీలకు పరిమిత పాత్ర మాత్రమే ఉండేదని, ఇకపై మాత్రం ప్రతి కార్యకర్త, ప్రతి ఇంచార్జ్‌కు నిరంతర బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతి రోజు ప్రజల మధ్య ఉండే రాజకీయమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో ప్రతిరోజూ “పండగ వాతావరణం” కనిపించేలా పని చేయాలన్నారు. 20వ డివిజన్‌లో గతంలో టీడీపీ జెండా ఎగరకపోయినా, రానున్న రోజుల్లో తప్పకుండా ఎగరాల్సిందేనని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తులు కాదు, పార్టీ ముఖ్యం అన్నదే తమ సిద్ధాంతమని చెప్పారు. కార్యకర్తల సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు ప్రతి బుధవారం “కార్యకర్తల రోజు”గా ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ప్రతి డివిజన్‌లో ప్రతి నెల తప్పనిసరిగా సమావేశం నిర్వహించాలని, అందులో ఐదు అంశాల అజెండాతో తీర్మానాలు చేసి తనకు సమర్పించాలని సూచించారు. ఈ ఐదు అంశాల్లో రెండు పూర్తిగా కార్యకర్తలకు సంబంధించినవై ఉండాలని, మిగతా మూడు డివిజన్ అభివృద్ధికి సంబంధించినవై ఉండాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నెల రోజుల గడువు ఇచ్చి, తదుపరి సమావేశంలో పురోగతిని సమీక్షిస్తామని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవం, యువత ఉత్సాహం రెండింటి సమన్వయమే చంద్రబాబు నాయుడు ఫార్ములా అని, అదే విధానాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్‌లు సమన్వయ బాధ్యత తీసుకుని, అంతర్గత సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తననే గర్వంగా భావించాలని, ప్రజాసేవే పరమావధిగా పని చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, షేక్ ఇమ్రాన్, తన్నీరు కృష్ణ, రఫీ, రబ్బానీ, ఆదంసా, చెన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.